COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 04 జూలై, 2022.

## రాష్ట్ర ప్రజలను నిరాశపర్చిన మోడీ ప్రసంగం

అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా భీమవరంలో ప్రధానమంత్రి మోడీ చేసిన ప్రసంగం రాష్ట్ర ప్రజలను నిరాశపరిచింది. రాష్ట్రంపట్ల మోడీ నిర్లక్ష్య వైఖరిని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్ర ప్రజలందరూ ఎదురు చూస్తున్న ప్రత్యేక హోదా, రైల్వే జోన్, రాజధానికి, వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపు, విభజన హామీల అమలు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల మొదలగు అంశాలపై ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేయడమే. రాష్ట్రం పట్ల బిజెపి అనుసరిస్తున్న మోసపూరిత వైఖరికి ఇది దర్పం పడుతున్నది.

కేంద్ర బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న గిరిజన చట్టాలను నీరుగార్చింది. దానిని కప్పిపుచ్చుకునేందుకు అల్లూరి శతజయంతిని వాడుకోవడం అన్యాయం. గిరిజనుల హక్కులను హరించి, అల్లూరి సీతారామరాజు ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని చెప్పడం మోసపూరిత చర్య. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ట్రైబల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ అంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పడం గిరిజనులను మోసగించడమే. అల్లూరి జయంతి సందర్భంగా గిరిజనులకు తమ ప్రభుత్వం ఎంతో మేలు చేసిందని అబద్ధాలు చెప్పడం నయవంచనే.

బిజెపి మోసపూరిత చర్యలను రాష్ట్ర ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించేవారు గర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అధికార, ప్రతిపక్ష పార్టీలు, ఇతర శక్తులు రాష్ట్ర అభివృద్ధికి నష్టం కలిగించే బిజెపి చర్యలను నిరసించవలసిందిగా సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. మోడీ మోసకారితనానికి నిరసనగా జూలై 5న ప్రత్యేకహోదా సాధన సమితి ఇచ్చిన పిలుపును జయప్రదం చేయాలని కోరుతున్నాము.

### అరెస్టులకు ఖండన

ప్రధానమంత్రి మోడీ ప్రసంగంలో ప్రత్యేకహోదా, విభజనచట్టంలోని హామీల గురించి ఏ ప్రకటన చేయనందుకు నిరసనగా ఈ రోజు సాయంత్రం 4 గంటలకు నిరసన తెలియజేస్తున్న ప్రత్యేకహోదా సాధన సమితి నాయకులను, వామపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి